సంపుటి :02 సంచిక :240 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people


బుధవారం 26, నవంబర్ 2025

## తలొగ్గిన ఇసుక కాంట్రాక్టర్లు..!

- ఇసుక క్వారీల్లో తగ్గిన లోడింగ్ ఛార్జీలు
- రూ. 2500లతో లోడింగ్ ఛార్జీలు తీసుకుంటున్న వైనం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఇసుక లారీ అసోసియేషన్ యాజమాన్యం
- ఫలించిన 'అక్షరదర్బార్' కృషి

మరిన్ని వివరాలు 06లో..




## పల్లె ఫైట్ కు 'రెఢీ'

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల సమరం మొదలైంది. మూడు విడుతల్లో ఎన్నికలు జరుగనుండగా, గురువారం నుంచి తొలి విడత ప్రక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్ల స్వీకరణ షురూ కానుంది. దీంతో ఉమ్మడి జిల్లాలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. పార్టీల గుర్తులపై జరిగే ఎన్నికలు కాకపోవడంతో రాజకీయ పార్టీలు ఆచూతూచి అడుగు వేస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికలో జాగురతతో వ్యవహరిస్తున్నాయి. మొదటి విడుతలో డిసెంబర్ 11న భూపాలపల్లి జిల్లాలోని నాలుగు మండలాలు, హనుమకొండ జిల్లాలోని మూడు మండలాలు, జనగామ జిల్లాలోని ఐదు మండలాలు, మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మండలాలు, ములుగు జిల్లాలోని మూడు మండలా లు, వరంగల్ జిల్లాలోని మూడు మండలాల్లో ఎన్నిక లు జరుగనున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ నేతలు రంగంలోకి 'గెలుపు గుర్రాల' కోసం అన్వేషణ మొదలు పెట్టారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో అభ్యర్థులను వెతుకుతున్నారు. గ్రామస్థాయిలో పట్టు, ఆర్థిక బలం, సామాజిక మద్దతు ఉన్న అభ్యర్థులను గుర్తించే పనిలో బిజీ బిజీగా ఉన్నారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు. — అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ షురూ
- రంగంలోకి ప్రధాన పార్టీల నాయకులు
- అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జులు బిజీ బిజీ
- గెలుపు గుర్రాల కోసం వేట.. కోటా వారీగా అభ్యర్థుల ఎంపిక
- కసరత్తులు, బుజ్జగింపులు, అలకలపర్వంలో పల్లెలు

2లో..

**రేపటి నుంచి మొదటి విడత ఎన్నికల ప్రక్రియ**

## ఆయనకు షోకాజ్ నోటీస్

05

- అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణలపై కొనసాగుతున్న విచారణ

## 41 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వారిలో 12 మంది మహిళా నక్సల్స్
- అందరి తలలపై రూ.1.19 కోట్ల రివార్డు
- వారికే ఆ మొత్తం అందజేస్తామన్న పోలీసులు
- తక్షణ సాయంగా రూ.50 వేల చొప్పున పంపిణీ

05

## ఇన్ స్పెక్టర్ సస్పెన్షన్

- ఓ కానిస్టేబుల్ కూడా..
- అవినీతికి పాల్పడటంతో వేటు

6





5లో..

## బీసీ ఓట్ల కోసమే రిజర్వేషన్ల డ్రామా

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ల హామీపై మోసం చేసిందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డిలో ప్రకటించి బీసీ ఓట్లను దండుకున్నారని మండిపడ్డారు. బుధవారం వరంగల్ లో పర్యటించిన ఆయన హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన 24 శాతం రిజర్వేషన్ ను ఇప్పుడు 17 శాతానికి తగ్గించారని, ఇది బీసీలను మోసం చేయడమేనని అన్నారు. నర్మెట్ట మండలంలో 17 గ్రామాలు ఉంటే ఒక్కటే సీటు బీసీలకు కేటాయించారని, కుల గణన చేసి బీసీల సంఖ్య తగ్గించి, రిజర్వేషన్లు తగ్గించారని కేటీఆర్ పేర్కొన్నారు. 'తడిగుడ్డతో గొంతు కోసిన' కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలని, నవంబర్ 29 'దీక్షా దివస్' స్ఫూర్తితో కాంగ్రెస్ సర్కార్ పై పోరాటానికి కదం తొక్కాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ భూముల అంశంపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు.

— అక్షరదర్బార్, వరంగల్

- రిజర్వేషన్లు తగ్గించి బీసీల గొంతు కోశారు
- బీఆర్ ఎస్ హయాంలో బీసీల కోటా 27శాతం
- అది ఇప్పుడు 17శాతానికి తగ్గింది
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లతో బీసీలు బుద్ధిచెప్పాలి
- వరంగల్ పర్యటనలో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్పీ



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైం: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ బుధవారం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర–ముక్తే శ్వర స్వామి వారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ, రానున్న స్థానిక ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను జిల్లా పోలీసులు తీసుకుం టున్నారని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బలగాలను నియమించి, నిఘా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు ప్రలోభాలకు లోనుకావకుండా తమ ఓటు హక్కును వినియోగించాల న్నాడు. ఎన్నికల నియమావళిని పాటించకపోతే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

## కేటీఆర్ ను కలిసిన నాగుర్ల




అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ–వరం గల్ జిల్లా పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వచ్చిన సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో కేటీఆర్‌కు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికిన వెంకటేశ్వర్లు.కేటీఆర్ పర్యట నలో పలువురు పార్టీ నాయకులు, ప్రజాప్రతిని ధులు కూడా పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల మార్పుతో ఊహించని షాక్

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలంలో సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ల మార్పులతో కొందరు నాయకులు తమ రాజకీయ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ల ఖరారు ఆశావహుల్లో తీవ్ర నిరాశను నింపింది. ఎన్నో ఆశలతో పదవుల కోసం పోటీ చేయాల నుకున్న నేతలకు రిజర్వేషన్లు ఊహించని దెబ్బతీశాయి. జనరల్ కేటగిరీలో అవకాశం ఉంటుందని భావించిన వారు బీసీ కోటాతో నిరాశ చెందగా, బీసీ కేటగిరీలో ఆశలు పెట్టుకున్న వారిని ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కలవరపెట్టాయి. ఏడాది కాలంగా సామాజిక కార్య క్రమాలు, సమావేశాలు, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసు గెలుచుకోవడానికి శ్రమించారు. కానీ, రిజర్వేషన్ల ఖరారు వారి ఈ ప్రయత్నాలను వృథా చేసింది.






# పల్లె ఫైట్ కు రె'ఢీ'

- రేపటి నుంచి మొదటి విడత ఎన్నికల ప్రక్రియ
- నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ షురూ
- రంగంలోకి ప్రధాన పార్టీల నాయకులు
- అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్చార్జులు బిజీ బిజీ
- గెలుపు గుర్రాల కోసం వేట.. కోటా వారీగా అభ్యర్థుల ఎంపిక
- కసరత్తులు, బుజ్జగింపులు, అలకలపర్వంలో పల్లెలు

**అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల సమరం మొదలైంది. మూడు విడుతల్లో ఎన్నికలు జరుగనుండగా, గురువారం నుంచి తొలి విడత ప్రక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్ల స్వీకరణ షురూ కానుంది. దీంతో ఉమ్మడి జిల్లాలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. పార్టీల గుర్తులపై జరిగే ఎన్నికలు కాకపోవడంతో రాజకీయ పార్టీలు ఆచూతూచి అడుగు వేస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికలో జాగురతతో వ్యవహరిస్తున్నాయి. మొదటి విడుతలో డిసెంబర్ 11న భూపాలపల్లి జిల్లాలోని నాలుగు మండలాలు, హనుమకొండ జిల్లాలోని మూడు మండలాలు, జనగామ జిల్లాలోని ఐదు మండలాలు, మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మండలాలు, ములుగు జిల్లాలోని మూడు మండలా లు, వరంగల్ జిల్లాలోని మూడు మండలాల్లో ఎన్నిక లు జరుగనున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ నేతలు రంగంలోకి 'గెలుపు గుర్రాల' కోసం అన్వేషణ మొదలుపెట్టారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో అభ్యర్థులను వెతు కుతున్నారు. గ్రామస్థాయిలో పట్టు, ఆర్థిక బలం, సామాజిక మద్దతు ఉన్న అభ్యర్థులను గుర్తించే పనిలో బిజీ బిజీగా ఉన్నారు. ఎలాగైనా ఎన్నికల్లో గెలిచేందుకు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు.

### - నామినేషన్లు, పోలింగ్ తేదీలు

*గురువారం తొలి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్నది. 29వ తేదీ సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగుస్తుంది. అధికారులు 30న నామినేషన్ల స్క్రూట్నీ చేపడతారు. అదే రోజు సాయంత్రం పంచాయతీలు, వార్డుల వారీగా బరిలో ఉన్న వారి వివరాలు వెల్లడిస్తారు. డిసెంబర్ 1న అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అభ్యంతరాల పరిష్కారం 2వ తేదీన ఉంటుంది. 3వ తేదీ నామినేషన్ల ఉప సంహరణకు చివరి గడువు. ఇదే రోజు అధికారులు బరిలో నిలిచిన అభ్యర్థులను ఖరారు చేస్తారు. జాబితా విడుదల చేస్తారు. 11న పోలింగ్ జరుగనుంది. ఇదే రోజు ఓట్ల లెక్కింపు జరిగి ఫలితాలు వెల్లడవుతాయి. ఈ ప్రక్రియ అంతా రోజుల్లో పూర్తి కానుంది.*

### - జనరల్ స్థానాల్లో జటిలం

రిజర్వేషన్ లేని జనరల్ స్థానాల్లో పోటీ మరీ ఎక్కువగా ఉంది. ఆయా స్థానాలను దక్కించుకునేం దుకు అగ్రకులాలకు చెందిన వారు, చేతిలో ధనబలం ఉన్న అభ్యర్థులు ఎక్కువగా ఆసక్తి చూపు తున్నారు. సర్పంచ్ పీఠాన్ని దక్కించుకుని గ్రామ రాజకీయాలపై తమ పట్టు నిలుపుకోవాలని, తద్వారా మున్ముందు రాజకీయ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పావులు కదుపుతున్నారు. లేదంటే ఈ వర్గానికి చెందిన ప్రధాన పార్టీలకు చెందిన నేతలు రిజర్వేషన్ల కేటాయింపులను పరిశీలించి, ఆ సామాజి కవర్గానికి చెందిన వారిని వెతికే పనిలో పడ్డారు. ఎంపిక చేసిన వారు భవిష్యత్తులో మాట వింటారా.. లేదా, తీర పదవులు చేపట్టాక తమకు ఎదురుతిర గరు కదా.. అన్న కోణంలోనూ ఆలోచిస్తున్నారు.

### - మేజర్ పంచాయతీలపై ప్రత్యేక దృష్టి

భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, గూడూరు, ఇనుగుర్తి, కేసముద్రం, నెల్లికుదురు, చిల్పూరు, స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి, జఫర్‌గఢ్, లింగాలఘన పురం, ములుగు, ఏటూరునాగారం, గోవిందరావు పేట, తాడ్వాయి మండలాల్లోని పెద్ద పంచాయతీలపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించారు. ఆయా చోట్ల సరాసరి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు రంగంలోకి దిగారు. అలాగే ఆయా నియోజకవర్గాల పార్టీ ఇన్చార్జులు కూడా కసరత్తు చేస్తున్నారు.

### - బీసీ స్థానాల్లోనూ పోటాపోటీ

ఎస్సీ, ఎస్టీ స్థానాలకు రిజర్వ్ అయిన చోట రాజకీయ నాయకులు కొంత కసరత్తు చేసి అభ్యర్థులను ఎంపిక చేయవచ్చు. కానీ, బీసీలకు రిజర్వ్ అయినా స్థానాల్లోనూ అభ్యర్థులను ఎంపిక చేయడం ప్రహసనంలా మారింది. ఎందుకంటే ఈ కేటగిరీలో ఎక్కువ ఉప కులాలు ఉంటాయి. ఒక్కో ఉప కులంలో ఒకరిద్దరు నాయకులు రాజకీయాల్లో పనిచేస్తూ ఉంటారు. వారు ఎవరు బెస్ట్ అనేది ఎంపిక చేయడం నాయకులకు కత్తిమీద సాములా మారింది. తీరా అభ్యర్థులను ఎంపిక చేశాక.. తర్వాత ఉపకులాల మద్దతుతోపాటు ఇతర సామాజికవర్గాల ఓటర్లనూ ప్రసన్నం చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. తాము అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులు, గత పాలకుల వైఫల్యాలు వంటి అంశాలను హైలైట్ చేస్తూ ఈ బీసీ స్థానాల్లో గెలుపు కోసం పార్టీలు హోరాహోరీగా ప్రయత్నిస్తున్నాయి.

## స్థానిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### —జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



అక్షర దర్బార్, ములుగు ప్రతినిధి : గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్ని కలను మూడు విడతల్లో ప్రశాంతంగా, నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారు లను ఆదేశించారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డీపీఓ శ్రీధర్, ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 27వ తేదీ ఉదయం 10.30 లోపు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి పంచాయతీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో ప్రదర్శించాలని సూచించారు. ఓటరు జాబితాలను కూడా పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి, ఎలాంటి వివాదాలకు తావులే కుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు. కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ హోర్డింగులు, పోస్టర్లు, గోడల రాతలను తొలగించాలని ఆదేశించారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను కట్టడి చేయాలని, మద్యం–డబ్బు పంపకాలపై నిఘా బృందాలు పటిష్టంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇవ్వడం పూర్తయిందన్నారు. టెలికాన్ఫరెన్స్ లో ఆర్డీఓ వెంకటేష్, డీపీఓ శ్రీధర్, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ తిరిగి అందజేత



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం లోని ఏలేటి రామయ్య పల్లె రైతు మర్రి రమేష్ సంవత్సరం క్రితం పోగొట్టుకున్న శామ్సంగ్ మొబైల్ ఫోన్ చిట్యాల పోలీసులు రికవరీ చేసి బుధవారం అతనికి తిరిగి అందజేశారు. బాధితుడు ఫిర్యాదు చేసిన వెంటనే, చిట్యాల SI–II హేమలత ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి గుర్తించారు. బాధితుడు ఫోన్ తిరిగి పొందినందుకు SI–II హేమలతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లబెల్లిలో రాస్తారోకో..




అక్షర దర్బార్, నల్లబెల్లి : కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించి తహసీల్దార్ కు మెమో అందజేశారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే ఉపసంహరించాలి, 8 గంటల పని వేళలను కాపాడాలి, కార్మికుల హక్కులను భవిష్యత్తులో కాపాడాల్సిందని అన్నారు. రైతులకు యూరియా సరఫరా, ధాన్యం కొనుగోలు సమస్యలను తీర్చాలని, పత్తి, వరి కోసం గిట్టుబాటు ధర, బోనస్ వెంటనే చెల్లించాలని కోరారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : వీరభద్రవరం గ్రామంలో పోలియోతో బాధపడుతున్న మునిగెల శ్రీరామచంద్ర మూర్తి కుటుంబాన్ని జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్ పరామర్శించారు. హాస్పిటల్ ఖర్చుల కోసం రూ.3వేల నగదు, 25 కేజీల బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు.సోలం సుధాకర్,సొలం ఓంపతి, పోడెం సురేష్.మాటూరి వెంకటేష్.సొలం సతీష్. మాటూరి వెంకటేష్.బంద రాము.గగ్గురి రమేష్.బట్ట నారాయణ.దర్రాజు దామోదర్.బట్ట శేఖర్. సొలం చంటి. పూణెం రాజేష్. బట్ట నాగేస్. బట్ట శ్రీనివాసరావు. కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు,



సొలం సతీష్, పుణ్యం లక్ష్మణరావు.బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్,బట్ట మోహన్ రావు, దర్రాజు గురుమూర్తి.చిదేం బుషు శ్వర్రావు.మడకం నాని.మంచెర్ల నరేష.బట్ట పురుషోత్తం, బంద శ్రీకాంత్. చారి, కొప్పుల ప్రసాద్, మంచర్ల అబ్బరాజు, కుంట సందీప్. బంధ సాంబం,కుంట సంపత్ పాల్గొన్నారు.

# డ్రాయింగ్‌లో మెరిసిన చిన్నారులు

అక్షర దర్బార్, ములుగు ప్రతినిధి : రంగోత్సవ్ సెలబ్రేషన్ ముంబై–2025 ఆధ్వర్యంలో జరిగిన కలరింగ్, కార్టూన్ మేకింగ్ పోటీల్లో సెయింట్ అంతోని స్కూల్ విద్యార్థులు మెరిసి గోల్డ్, సిల్వర్, బ్రాంచ్ మెడల్స్ సాధించారు. విజేతలకు స్కూల్ ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తూ చదువుతో పాటు ప్రతిభను అన్ని రంగాల్లో వెలికితీయాలని ప్రోత్సహించారు. విద్యార్థులను పోటీకి సిద్ధం చేసిన డ్రాయింగ్ టీచర్ రవీందర్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులు.. శశిధర్ (గోల్డ్ మెడల్), శ్రీహాన్ (గోల్డ్ మెడల్), బి. జశ్విత సింగ్ రాథోడ్ (సిల్వర్ మెడల్), బి. శ్రీహన్విత సింగ్ రాథోడ్ (సిల్వర్ మెడల్), ఎం. జెసి వర్ధన్ (బ్రాంజ్ మెడల్) సాధించారు.





# కేంద్రం విధానాలతో అసమానతలు

- సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్
- రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా




అక్షర దర్బార్, వరంగల్: కేంద్ర ప్రభుత్వ వినాశన కర విధానాలతో రైతులు కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారుతున్నదని ఇలాంటి పద్ధతులను మానుకోకపోతే తీవ్రమైన ప్రతిఘటన తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ రైతు–కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (SKM) ఆధ్వర్యంలో బుధవారం వరంగల్‌లో నిరసన ర్యాలీ, ధర్నా జరిగింది. ఏకశిలా పార్క్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించిన నాయకులు కలెక్టర్ గేటు ఎదుట ధర్నా చేపట్టారు. SKM రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న విధానాలు రైతులు, కార్మికులను దెబ్బతీస్తున్నాయని, విదేశీ పత్తి దిగుమతి సుంకం రద్దు, సీసీఐ కొనుగోలు షరతులు, MSP చట్టం అమలు చేయక పోవడం, విద్యుత్ చట్ట సవరణలు అన్యాయమని పేర్కొన్నారు. నాయకులు యాసంగి వరి బోనస్, రైతు భరోసా నిధులను తక్షణం విడుదల చేసి కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు గోనె కుమార స్వామి నర్రా ప్రతాప్ ఆరూరి కుమార్ ఎండి బషీర్ బోడేపల్లి సాయిలు రాజారాం మైదం పాణి ఓదెల రాజన్న ముకిడే పీరయ్య చిర్ర సూరి మోహన్ రావు మహమ్మద్ ఇస్మాయిల్ మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ మంద రవి రఘుసాల సుమన్ బండి కుమార్ గోనె రామచందర్ ఇనుముల శ్రీనివాస్ గున్నాల ప్రభాకర్ ప్రకాష్ పాల్గొన్నారు.

# నూతన కమిషనర్ ను కలిసిన బీజేపీ నాయకులు

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీకి నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంజయ్యను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు కమిషనర్‌ను కలిసి మున్సిపాలిటీలో నెలకొన్న వివిధ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్, దగ్గు విజేందర్ రావు, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, మార్త రాజభద్రయ్య, కుక్కల విజయ్, రాంబాబు, సారంగ నరేష్ పాల్గొన్నారు.



# కార్మిక హక్కులను కాల రాస్తున్న మోడీ ప్రభుత్వం

## సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి

అక్షర దర్బార్, పరకాల: పరకాలలో అంబేద్కర్ సెంటర్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరసన జరిగింది. మోడీ ప్రభుత్వ కొత్త లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని, ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి ఆరోపించారు. కాంట్రాక్టు, వలస కార్మికులు, మహిళలు, అసంఘటిత కార్మికుల కోసం రక్షణలు బలహీనపడ్డాయని, సమ్మె హక్కుపై కఠిన పరిమితులు విధించారని ఆయన తెలిపారు. కార్మిక సంఘాలను సంప్రదించకుండా కోడ్లు రూపొందించడంపై ఆక్షేపిస్తూ, వీటిని రద్దు చేసే వరకు కార్మికులు పోరాటం కొనసాగించాల్సిందిగా పిలుపునిచ్చారు.




# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

## సూర్యనాయక్ తండా ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి జర్పుల గీత

అక్షర దర్బార్ శాయంపేట : గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా సూర్య నాయక్ తండాకు ఎస్టీ మహిళా రిజర్వ్ కావడంతో సర్పంచ్ పదవికి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తునట్లు జర్పుల గీత ప్రకటించారు. గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ధ్యేయంతో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం ఇవే తన ప్రాధాన్యతలు అని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన ప్రతీ పనిని సాధించేందుకు కృషి చేస్తానని చెప్పారు. నిరంతర ప్రజాసేవ చేయడం తన బాధ్యత అని హామీ ఇచ్చారు. ప్రజల హృదయాలలో నిలవడమే నా లక్ష్యం అంటూ ప్రజల ఆశీర్వాదం కోరారు.గ్రామ ప్రజల అభిమానం, సహకారమే తమ విజయం నిర్ణయిస్తుందని అన్నారు.



# కమిషనర్‌కు పూర్ణాచారి విషెష్

అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ నూతన కమిషనర్ అంజయ్యను 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 9వ వార్డుతో పాటు పలు వార్డులలో ఉన్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు వంటి స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలపై శ్రద్ధ చూపి పరిష్కార దిశగా కృషి చేస్తామని కమిషనర్ అంజయ్య హామీ ఇచ్చినట్లు పూర్ణాచారి తెలిపారు.



# అర్చకుల ఆశీర్వాదం తీసుకున్న సోదా..

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ శ్రీ కుంకుమేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, ప్రధాన అర్చకులు సంపత్ కుమార్ శర్మ ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సభ్యులు మార్కురుపతి గౌడ్, పావుశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగానికి విరుద్ధంగా

# మోడీ ప్రభుత్వ పాలన

అక్షర దర్బార్, నల్లబెల్లి : 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నల్లబెల్లిలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తోందని విమర్శించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన పాలకులు మనువాద–కార్పొరేట్ విధానాల వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగాల ప్రైవేటీకరణ, కార్పొరేట్లకు లాభాల బాటలు వేయడం, మతపరమైన కార్యక్రమాల్లో పాలకుల పాల్గొనడం రాజ్యాంగానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకపోవడం, ఎస్సీలను వర్గీకరణ పేరుతో మోసం చేయడం కేంద్ర అన్యాయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు కొత్తపెల్లి అశోక్ పప్పు రేణు కుమార్, కోల లింగయ్య తదితరులు పాల్గొన్నారు





# లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలి

**ఏఐఎఫ్ టీయూ (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం**

అక్షర దర్బార్, నర్సంపేట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఏఐఎ ఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడేమ్ మల్లేశం డిమాండ్ చేశారు. నర్సంపేట అమరవీరుల స్తూపం వద్ద జీవో కాపీలను దహనం చేస్తూ వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ.. కరోనా సమయంలో కార్మిక వర్గం ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం తీవ్ర అన్యాయమ న్నారు. లేబర్ కోడుల అమలుతో సంఘం ఏర్పాటు హక్కుతో పాటు సమ్మె, ప్రమాద పరిహారాలు, ఎనిమిది గంటల పని దినం వంటి ముఖ్యమైన కార్మిక హక్కులు కోల్పోతున్నాయని విమర్శించారు. 12 గంటల పని విధానం పూర్తిగా కార్మిక వ్యతిరేకమని పేర్కొన్నారు. వెంటనే లేబర్ కోడులను ఉపసం హరించకపోతే కార్మిక వర్గం ఐక్యంగా మరింత ఉధృతంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, శివరాత్రి కుమారస్వామి, ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర నాయకులు రుద్రారపు ఎల్లన్న, జిల్లా నాయకులు మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, బొల్లివేన రమేష్, ఇప్ప బాబు సదానందం, రాజు కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఓజేటీ సెంటర్లను పరిశీలించిన జిల్లా మాధ్యమిక విద్యాధికారి

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేటలోని ఎస్ఆర్ వోకేష నల్ జూనియర్ కళాశాల విద్యార్థులు శిక్షణ పొందుతున్న ఓన్–ది–జాబ్ ట్రైనింగ్ (OJT) సెంటర్లను జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ బుధవారం పరిశీలించారు. అమ్మ హాస్పిటల్, జననీ హాస్పిటల్, సబ్‌స్టే షన్ తదితర కేంద్రాల్లో విద్యార్థుల శిక్షణ కార్యకలాపాలను అక్కడి సిబ్బందితో కలిసి ఆయన సమీక్షించారు. వోకేషనల్ విద్యార్థులకు ఓజేటి శిక్షణ అత్యంత కీలకమని, ఇంటర్మీడి యట్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం రెండు నెలల ఓజేటి తప్పనిసరి అని ఆయన పేర్కొన్నారు. శిక్షణ ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు, ప్రాక్టికల్ నాలెడ్జ్ అభివృద్ధి చెందుతా యని, ప్రతిరోజూ హాజరై నేర్చుకున్న విషయాలను రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఉద్యోగావకా శాలకు ఓజేటి ఎంతో ఉపయోగపడుతుందని డాక్టర్ శ్రీధర్ సుమన్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భనలో కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్‌కుమార్, ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష, వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య, ఏవో లైన్ ప్రవీణ్, లెక్చరర్లు సంతోష్, రమేష్, వెంకన్న, నగేష్, సునీత, దేవ్‌సింగ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సోరియాసిస్ తో బాధపడుతున్న కుటుంబానికి సేవాదళ్ టీమ్ సాయం



అక్షర దర్బార్, దుగ్గొండి : గుడిమహేశ్వరం గ్రామానికి చెందిన మాడిశెట్టి శేఖర్ సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సేవాదళ్ టీమ్ ఆయనను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వ్యాధితో బాధపడుతున్న కుటుంబా నికి మద్దతుగా నిలబడటం పార్టీకి సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని సేవాదళ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సేవాదళ్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, మండల ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ పాల్గొన్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు

అక్షర దర్బార్,పరకాల: దక్షిణ భారతంలోని ప్రముఖ శైవక్షేత్రాలలో ఒకటైన పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పుర స్కరించుకొని భక్తుల సందడి వెల్లివిరిసింది. పార్వతీ దేవి తపస్సుతో పాతాళాగాధం నుండి స్వయంగా వెలసిన కుంకుమేశ్వర లింగం ఆవిర్భావగాథతో ఈ దేవస్థానం ప్రత్యేక ఖ్యాతి పొందింది.

## క్షేత్ర మహాత్మ్యం వెలుగులోకి

పురాణకథనం ప్రకారం, కామ్యవనంలో పార్వతీ దేవి పరమేశ్వరుని కోసం దీర్ఘ తపస్సు చేసిన వేళ, ఆమె హస్తంలోని కుంకుమ వర్ణాన్ని ధరించి శివలింగం స్వయంగా సుబ్రహ్మణ్య షష్ఠి నాడు అవతరించిందని పేర్కొంటుంది. తదనంతరం ఈ ప్రాంతం పంటపొల ముగా ఉన్న కాలంలో, కాకతీయుల పరిపాలనలో ఒక యాదృచ్ఛిక సంఘటన ద్వారా శివలింగం వెలుగులోకి రావడంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు చారిత్రక గ్రంథాల్లో ఉంది.



## కాకతీయుల సేవా సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ..

కాకతీయ ప్రతాపరుద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించిన తర్వాత, కార్తీక అమావాస్య నుండి మార్గశిర శుద్ధ పంచమి వరకు పాల వినియోగాన్ని నిలిపి, వారమంతా వెన్న సాధన చేసి, సుబ్రహ్మణ్య షష్ఠి రోజున బోనం సమర్పించే పరంపరను ప్రారంభించినట్లు స్థానిక పురో హితులు తెలిపారు. ఈ ఆచారం నేటికీ అదే భక్తిశ్రద్ధ లతో కొనసాగుతోంది.

## ఆకట్టుకుంటున్న ఆధ్యాత్మిక వైభవం

ప్రతిరోజూ నిత్యారాధనలు, పక్షోత్సవాలు, మాసోత్స వాలు, సంవత్సరోత్సవాలతో క్షేత్రం కళకళలాడుతుంది. సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి, ప్రత్యేక పూజలు, అర్చనలు వైభవంగా నిర్వహించారు. స్వామివారి కుంకుమ వర్ణ దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.


## ఆలయ ప్రధానుల వ్యాఖ్యలు

సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యా లను కల్పించే ఏర్పాట్లు పూర్తయ్యాయని, కుంకుమేశ్వ రుడి ఆశీస్సులతో పరకాల ప్రాంతం అభివృద్ధిపథంలో సాగుతుంది అని ఆలయ అధికారులు తెలిపారు. పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం భక్తుల కోరికలను తీర్చే "కొంగుబంగారం"గా పేరుపొం దుతూ, ప్రాంతీయ ఆధ్యాత్మిక పటంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.

# హార్టికల్చర్‌లో ఊరటి మహేష్‌కు డాక్టరేట్

- చిన్న వయస్సులో పీహెచ్ డీ పొందిన డాక్టర్ ఊరటి మహేష్
- శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు






అక్షర దర్బార్, నర్సంపేట/దుగ్గొండి : ఉద్యానవన రంగంలో విశేష ప్రతిభ కనబరచి అతిచిన్న వయసులో డాక్టరేట్ పట్టా సాధించి అందరిమన్ననలు పొందాడు వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామవాసి. వివరాల్లోకి వెళితే....దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ ,మాజీ మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు ఊరటి సునీత–మైపాల్ రెడ్డి కుమారుడు డాక్టర్ ఊరటి మహేష్ ఉద్యానవన రంగంలో పీహెచ్ డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టానందుకున్నాడు. ఈ యువ విద్యావేత్త 27 ఏళ్లకే డా.వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూని వర్సిటీ నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీలో (పీహెచ్ డీ) పట్టా పొందారు. పరిశోధన మార్గదర్శకులుగా డా. కె. ఎం. యువరాజ్ ఆధ్వర్యంలో స్వాలో రూట్ (డికాల్పిస్ హామిల్టోనీ) పరిశోధన అంశంతో జన్యు వైవిధ్యం, విలువ పెంపుపై అధ్యయనాలు పూర్తి చేశాడు. 2016–2020 విద్యా సంవత్సరంలో కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చరల్ యూనివర్సిటీలో బీఎస్సీ హార్టికల్చర్ లో జీపీఏ 7.98 సాధించాడు. అనంతరం 2020–2022 కాలంలో కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎం.ఎస్.సి హార్టికల్చర్ పూర్తి చేసి 8.95 సాధించాడు. 2022–2025 లో డా. వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీలో పీహెచ్.డీ పూర్తి చేసి ఓజీపీఏ 9.37 సాధించాడు. తన పరిశోధనలో స్వాలో రూట్ ఒక ఔషధ మొక్కగా ఉండడంతో జన్యు వైవిధ్యం, విలువ పెంపు అవకాశాలను లోతుగా అధ్యయనం చేసి శభాష్ అనిపించాడు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు మహేష్ ప్రతిభకు మంత్రముగ్ధులయ్యారు. విద్యాభ్యాసం చేస్తూనే డాక్టర్ మహేష్
విద్యా ప్రయాణంలో దేశీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పేపర్లను ప్రజెంట్ చేసి అనేక అవార్డులను సొంతం చేసుకున్నాడు. అతి చిన్న వయసులోనే డాక్టరేట్ సాధిం చడంతో దుగ్గొండి మండల అధికారులు, ప్రజా ప్రతిని ధులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు : డాక్టర్ ఊరటి మహేష్

భవిష్యత్తులో పరిశోధన, బోధన, ఉద్యాన రంగ అభివృ ద్ధిలో సేవలను కొనసాగించాలనే ఆలోచనతో ముందుకె ళ్తానన్నారు. చిత్తశుద్ధి, సంకల్పం ఉంటే ఏదైనా సాధించ వచ్చని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# 41 మంది మావోయిస్టుల లొంగుబాటు

- వారిలో 12 మంది మహిళా నక్సల్స్
- అందరి తలలపై రూ.1.19 కోట్ల రివార్డు
- వారికే ఆ మొత్తం అందజేస్తామని పోలీసుల వెల్లడి
- అలాగే తక్షణ సాయంగా రూ.50 వేల చొప్పున పంపిణీ

అక్షరదర్బార్, బీజాపూర్: ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానానికి ఆకర్షితులై బుధవారం 41 మంది నక్సల్స్ జన జీవన స్రవంతిలో కలిశారు. లొంగిపోయిన వారిలో 12 మంది మహిళా నక్సల్స్ ఉన్నట్టు అధికారులు తెలిపారు. 41 మంది మావోయిస్టుల్లో 32 మందిపై రూ.1.19 కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అప్పగిస్తామని ఎస్పీ జితేంద్ర యాదవ్ వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాలు, జీవిత భద్రతకు భరోసా లభించడంతోనే నక్సల్స్ శాంతియుత జీవితం వైపు మొగ్గు చూపారని తెలిపారు. ఇంకా అడవుల్లో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా హింసను వీడి, సాధారణ జీవితంలోకి రావాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారిలో అత్యధికంగా 39 మంది మావోయిస్ట్ సౌత్ సబ్-జోనల్ బ్యూరోకి చెందినవారుగా గుర్తించామన్నారు. వీరిలో పీఎల్‌జీఏ బెటాలియన్ నెంబర్-1కు చెందిన నలుగురు, ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు, నలుగురు ప్లాటూన్ కమాండర్లు, ఒక డిప్యూటీ కమాండర్ వంటి కీలక సభ్యులు ఉన్నారని స్పష్టం చేశారు. వీరికి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీలతో పాటు తెలంగాణ స్టేట్ కమిటీ, నిషేధిత ధమ్రతి- గరియాబంద్- నువాపడ డివిజన్లతో కూడా సంబంధాలు ఉన్నట్టు వివరించారు. లొంగిపోయిన వారికి తక్షణ సహాయంగా రూ.50,000 చొప్పున అందించామని వివరించారు.








# బీసీ ఓట్ల కోసమే రిజర్వేషన్ల డ్రామా

- రిజర్వేషన్లు తగ్గించి బీసీల గొంతు కోశారు
- బీఆర్ ఎస్ హయాంలో బీసీల కోటా 27శాతం
- అది ఇప్పుడు 17శాతానికి తగ్గింది
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లతో బీసీలు బుద్ధిచెప్పాలి
- వరంగల్ పర్యటనలో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హనుమకొండ బాలసముద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఆఫీస్ సమీపంలోని శ్రీనిధి తెలంగాణ పిండి వంటలు వద్ద బుధవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు తెలంగాణ పిండి వంటలను బహుకరిస్తున్న శ్రీ నిధి తెలంగాణ పిండి వంటలకు చెందిన ఉమాదేవి, ఉషా, అర్చన, భీంరావు

**అక్షరదర్బార్, వరంగల్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ల హామీపై మోసం చేసిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డిలో ప్రకటించి బీసీ ఓట్లను దండుకున్నారని మండిపడ్డారు. బుధవారం వరంగల్ లో పర్యటించిన ఆయన హనుమకొండలోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన 24 శాతం రిజర్వేషన్‌ను ఇప్పుడు 17 శాతానికి తగ్గించారని, ఇది బీసీలను మోసం చేయడమేనని అన్నారు. నర్మెట్ట మండలంలో 17 గ్రామాలు ఉంటే ఒక్కటే సీటు బీసీలకు కేటాయించారని, కుల గణన చేసి బీసీల సంఖ్య తగ్గించి, రిజర్వేషన్లు తగ్గించారని కేటీఆర్ పేర్కొన్నారు. 'తడిగుడ్డతో గొంతు కోసిన' కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలని, నవంబర్ 29 'దీక్షా దివస్' స్ఫూర్తితో కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటానికి కదం తొక్కాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ భూముల అంశంపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లోని భూములు తెలంగాణ ప్రజల సొత్తని, గత ప్రభుత్వాలు ప్రజావసరాల కోసమే వాటిని సేకరించాయని తెలిపారు. ఆ భూములను 'నీ అబ్బ సొత్తు అన్నట్టు, నీ అత్త సొమ్ము అన్నట్టుగా' దానం చేస్తే బీఆర్‌ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, ఈ మోసాన్ని అడ్డుకోవడానికి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో మాల్స్, అపార్ట్‌మెంట్లు కట్టుకోవడానికి వీలుగా వేల కోట్ల రూపాయలు తమ అనుయాయులు సంపాదించుకునేందుకు వీలుగా కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫార్మేషన్ పాలసీని తీసుకువచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రజావసరాల కోసం సేకరించిన పారిశ్రామిక భూములను ప్రైవేట్ వ్యక్తుల అపార్ట్‌మెంట్లు, విల్లాల కోసం ఎందుకు ఇస్తున్నారో ప్రభుత్వం కారణం చెప్పడం లేదని కేటీఆర్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని కాలుష్య కారక పరిశ్రమలను తరలించడానికి కేసీఆర్ ఫార్మా సిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీని రియల్ ఎస్టేట్ పేరిట అమ్ముకోవాలని చూస్తోందన్నారు. రాష్ట్రంలోని లక్షల కోట్ల విలువైన భూములను అమ్ముకోవడం ద్వారా వచ్చే 5 లక్షల కోట్ల కుంభకోణంతో రాహుల్ గాంధీకి తెలంగాణను ఏటీఎం- పేటీఎంగా మారుస్తూ, వచ్చే 20-25 ఏళ్లకు తమ మునిమనుమలకు కూడా ఆస్తిని ఆర్జించి పెట్టాలనేది రేవంత్ రెడ్డి ఆలోచన అని తీవ్రంగా విమర్శించారు.

## - టెక్స్ టైల్ పార్క్ సందర్శన

గీసుకొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను బీఆర్ ఎస్ నేతలతో కలిసి కేటీఆర్ సందర్శించారు. కేఎంటీపీ ప్రస్తుత పరిస్థితిని, ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేశారు. నాడు ఓరుగల్లు జిల్లా అంటేనే ఆజంజాహీ మిల్లుకు, ఇక్కడ పండే బ్రహ్మాండమైన పత్తికి ఆలంబనగా నిలిచి, చుట్టుపక్కల జిల్లాల నేతన్నలకు ఉపాధి కల్పించిన ప్రాంతమన్నారు.



## - మున్సిపాలిటీల విలీనంపై ఆగ్రహం

తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్‌ఐఎల్‌టీపీ పాలసీపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్‌ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బీఆర్‌ఎస్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చామన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశామన్నారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచామన్నారు. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసిందని గుర్తుచేశారు. విలీనం విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదని వాపోయారు. ఏ మున్సిపాలిటీల్లోనూ ఎలాంటి తీర్మానాలు జరగలేదని మండిపడ్డారు. మున్సిపాలిటీలు కొలువుతీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా? అంటే అదీ చేయలేదని నిప్పులు చెరిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోకపోవడం దారుణమన్నారు. ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో తెలియడం లేదని విస్మయం వ్యక్తం చేశారు.

# ఆయనకు షోకాజ్ నోటీస్

## - అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణలపై కొనసాగుతున్న విచారణ

అక్షరదర్బార్, హనుమకొండ : భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణలపై విచారణ కొనసాగుతోంది. తాజాగా జూనియర్ అసిస్టెంట్ కపిల్ కు షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. హనుమకొండ జిల్లా బీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈనెల 1, 3, 4 తేదీల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని, ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ సెలవులో వెళ్లగా ఇదే కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ ఆ మూడు రోజుల్లో ప్లాట్లు, ఇళ్లను ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలతో పత్రికల్లో కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ కపిల్ ను రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు డిప్యూటేషన్ పై జనగామ జిల్లా కొడకండ్లలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి పంపారు. ప్లాట్లు, ఇండ్ల అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణలపై విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో బీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈనెల 1, 3, 4 తేదీల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణలపై విచారణ జరుగుతుంది. అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న జూనియర్ అసిస్టెంట్ కపిల్ కు తాజాగా బుధవారం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణలపై విచారణ జరుగుతుందని, ఇందులో భాగంగా త్వరలోనే విచారణ అధికారిని నియమిస్తామని ఆయన వెల్లడించారు. అయితే భీమదేవరపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చి ఇరవై రోజులు కావటంతో అసలు ఈ వ్యవహారంలో చర్యలు ఉండేనా? లేదా? అనేది చర్చనీయాంశమైంది.



# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం

## - అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో లాంఛనంగా ప్రక్రియ

అక్షరదర్బార్, హైదరాబాద్: జూబ్లీహిల్స్ శాసనసభ్యుడిగా నవీన్ యాదవ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్లోని అసెంబ్లీ స్పీకర్ చాంబర్లో సభాపతి గడ్డం ప్రసాద్కుమార్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నవీన్ యాదవ్ దైవసాక్షిగా శాసనసభ్యుడిగా ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యేగా రిజిస్టర్లో సంతకం చేశారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు సీఎం రేవంత్రెడ్డితో పాటు కాంగ్రెస్ అధిష్ఠానినికి, సజావుగా ప్రమాణ స్వీకారం జరిపించినందుకు స్పీకర్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. పలువురు ఎమ్మెల్యేలు, ముఖ్య కాంగ్రెస్ నేతలు, నవీన్ యాదవ్ అనుచరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

**- ఆరుగురి అరెస్ట్.. రూ. 10 వేలు స్వాధీనం**

అక్షరదర్బార్, ఏనుమాముల: ఆరెపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై బుధవారం టాస్కోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏనుమాముల ప్రాంతంలోని తాటికొండ బ్రహ్మాచారికి చెందిన టింబర్ షాపులో పేకాట స్థావరం నడుస్తుందని సమాచారం అందుకున్న టాస్కోర్స్ సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. అక్కడ పేకాట ఆడుతున్న తాటికొండ బ్రహ్మాచారి, తాటికొండ దామోదర్, మందాల శ్రీనివాస్, చెన్నూరు గోవర్ధన్, తాటికొండ లక్ష్మీకాంత్, తాటికొండ రాజేష్ ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి రూ.10,040 నగదుతో పాటు ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో టాస్కోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ రాజు, ఆర్ఎస్ఐ ఒ భాను ప్రకాష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్ స్పెక్టర్ సస్పెన్షన్

**- ఓ కానిస్టేబుల్ కూడా..**

**- అవినీతికి పాల్పడటంతో వేటు**

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఓ ఇన్ స్పెక్టర్ తో పాటు కానిస్టేబుల్ పై వేటు పడింది. అవినీతి ఆరోపణలు రుజువు కావడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇన్ స్పెక్టర్ ఓ రమేష్, కానిస్టేబుల్ రఘును సస్పెన్షన్ చేశారు. కొద్ది రోజుల క్రితం వరకు మామునూరు పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా ఓ రమేష్ పని చేశారు. తాజాగా ఆయన మామునూరు పోలీస్ స్టేషన్ నుంచి కంట్రోల్ రూమ్ కు బదిలీ అయ్యారు. అయితే ఇన్ స్పెక్టర్ ఓ రమేష్ తో పాటు



కానిస్టేబుల్ జి రఘు మామునూర్ పోలీస్ స్టేషన్ లో పని చేసిన సమయంలో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపారు. అయితే వీరిరువురు అవినీతికి పాల్పడ్డారని విచారణలో తేలింది. అవినీతికి పాల్పడ్డారని నిర్ధారణ కావడంతో ఇన్ స్పెక్టర్ ఓ రమేష్ తో పాటు కానిస్టేబుల్ జి రఘును సస్పెన్షన్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇన్ స్పెక్టర్ రమేష్, కానిస్టేబుల్ రఘు సస్పెన్షన్ వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో కలకలం సృష్టించింది.



# తలొగ్గిన ఇసుక కాంట్రాక్టర్లు..!

- ఇసుక క్వారీల్లో తగ్గిన లోడింగ్ ఛార్జీలు
- రూ. 2500లతో లోడింగ్ ఛార్జీలు తీసుకుంటున్న వైనం
- హర్షం వ్యక్తం చేస్తున్న ఇసుక లారీ అసోసియేషన్ యాజమాన్యం
- ఫలించిన 'అక్షరదర్బార్' కృషి




అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ఇసుక క్వారీలను మెయింటెన్ కాంట్రాక్టర్లు దిగొచ్చారు. గత కొన్ని రోజులుగా ఆయా క్వారీల్లో లోడింగ్ ఛార్జీల పేరుతో ఒక్కో లారీకి రూ. 4 వేల చొప్పున వసూళ్లు చేస్తూ క్యాష్ చేసుకుంటున్న విషయం విధితమే. దీనిపై 'అక్షరదర్బార్' పత్రికలో 'మా అధికారం మా ఇష్టం' శీర్షికతో కథనాన్ని ప్రచురించగా సీరియస్ గా తీసుకున్న అధికార యంత్రాంగం దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. ఈ నేపథ్యంలో క్వారీల్లో లోడింగ్ ఛార్జీల పేరుతో నడిచే అక్రమ వసూళ్ల తతంగాన్ని సహించేది లేదని తగ్గించుకోవాలని కాంట్రాక్టర్లకు సూచించినట్లుగా సమాచారం. స్పందించిన ఇసుక కాంట్రాక్టర్లు బుధవారం నుండి ఒక్కో లారీకి రూ. 2500 చొప్పున లోడింగ్ ఛార్జీలు తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. మరో వైపు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సైతం వసూళ్ల బాగోతంపై నిరసన గళాన్ని వినిపించగా తలొగ్గిన అధికార యంత్రాంగం కాంట్రాక్టర్ల పై ఒత్తిడి తెచ్చి లోడింగ్ ఛార్జీలు తగ్గించినట్లు ఇన్ఫర్మేషన్.

**- ఊపిరి పీల్చుకున్న ఇసుక లారీల ఓనర్లు**

గత కొన్ని రోజులుగా ఇసుక క్వారీల్లో లోడింగ్ ఛార్జీలు రూ. 4 వేల చొప్పున తీసుకుంటుండగా ఇసుక లారీల యజమానులు మదనపడ్డారు. ప్రస్తుత మార్కెట్ లో ఇసుకకు ధర లేకపోవడం మరో వైపు క్వారీల్లో ఇసుక కాంట్రాక్టర్లు అక్రమ వసూళ్లకు పాల్పడడం తో ట్రిప్పుకి ఏం మిగలట్లేదని ఆవేదన చెందారు. అటు లారీల కిస్తీలు చెల్లించలేక ఇటు వ్యాపారం సరిగా జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో క్వారీల్లో లోడింగ్ ఛార్జీలు తగ్గరించారన్న సమాచారంతో ఇసుక లారీల ఓనర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లారీలపై ఓనర్లు, డ్రైవర్లు, క్లీనర్లు వందలాది మంది ఆధారపడి ఉపాధి పొందుతుండగా ప్రస్తుతం వారికి అందిన వార్త ఊపిరి పీల్చుకున్నట్లయ్యింది. ఈ సందర్భంగా' అక్షరదర్బార్' పత్రికకు లారీ ఓనర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుడుంబా పట్టివేత

అక్షర దర్బార్, శాయంపేట : ప్రభుత్వాన్ని నిషేధిత గుడుంబాను అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్నట్టు శాయంపేట ఎస్సై జె. పరమేశ్వర్ తెలిపారు.ఎస్ఐ కథనం ప్రకారం శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామం నందు శాయంపేట ఎస్సై జె. పరమేశ్వర్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా కడెం రాజమ్మ ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నదనే నమ్మదగిన సమాచారం రాగా వెళ్లి చూడగా గుడుంబా అమ్ముతూ కనిపించగా వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి 10లి..గుడుంబాను స్వాధీనం చేసుకొని అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుడుంబాను అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిరుపేద, దళిత, బీసీ, ఎస్సీ–ఎస్టీ మైనార్టీలకు న్యాయం కల్పించే విధంగా రాశారని, 18 సంవత్సరాల పైబడి ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఇచ్చి ప్రజాస్వామ్యంలో గుర్తింపునిచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా, గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ ప్లీజ్

- మద్దతు కోసం ఆశావాహుల పరుగులు
- సొంత పార్టీలోనే బుజ్జగింపులు
- నడికూడలో ఎన్నికల హడావుడి ప్రారంభం


అక్షరదర్బార్, పరకాల:
పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో నడికూడ మండలంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ మండలంలో 14 గ్రామ పంచాయతీల్లోని 138 వార్డు సభ్యుల స్థానాల్లో ఎన్నికల నిర్వహణకు 138 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో పదవి ఎవరికి దక్కబోతుందన్న ఉత్కంఠ స్థానికంగా చోటు చేసుకుంది. మండలంలోని 14 గ్రామ పంచాయతీల సర్పంచ్ పదవులు 7 జనరల్ కేటగిరీలోకి వెళ్లగా, 3 బీసీ, 4 ఎస్సీలకు రిజర్వ్ చేశారు. ఈ మండలంలో మూడో విడత డిసెంబర్ 17న పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీల మద్దతు కోసం అసలు పోరు మొదలైంది.

**- పాత క్యాడర్, కొత్త క్యాడర్ మధ్య తర్జనభర్జన**

అధికార పార్టీలో పాత క్యాడర్‌కు మద్దతు ఇస్తారా? కష్టపడిన కొత్త వారికా అవకాశం? అన్న చర్చ అంతర్గతంగా జోరుగా సాగుతోంది. ఆయా గ్రూపుల్లో ఒక్కో రకమైన చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్‌లో అందరూ ఒక్కటై పనిచేయాలని నేతలు సూచిస్తున్నప్పటికీ, "కష్టపడి పని చేశాం... మద్దతు ఇవ్వకపోతే పార్టీలో ఉండం!" అని కొన్ని వర్గాలు బహిరంగంగానే విరుచుకుపడుతున్నట్లు సమాచారం. బీజేపీ మాత్రం రెండు మూడు గ్రామాల్లో కొంత బలంగా ఉన్నా.. ఇతర గ్రామాల్లో అంతగా ప్రభావం చూపకపోవచ్చని తెలుస్తోంది.

**- మద్దతు ఎవరికి వరించేనో?**

నడికూడ మండలంలోని గ్రామాల్లో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని ఆశిస్తున్న వారిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు ఎవరికి దక్కనుందనేది ఇప్పుడు ప్రజల్లో పెద్ద చర్చ జరుగుతోంది."గ్రామంలో ఉంటూ సమస్యలు తెలిసిన వారికే ఓటు" అనే అభిప్రాయం గ్రామాల్లో వినిపిస్తోంది. ఇక ఆశావాహులు మాత్రం ముందుగానే తమ సర్దుబాట్లు, సమీకరణాలు సిద్ధం చేసుకుంటూ ఓటర్లను చేరుకునే పథకాలు, ఇళ్ల ప్రకంపనలు, సరంజామా సిద్ధం చేస్తూ గెలుపు తమదే అని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం ముమ్మరమైంది. ఆఖరికి మద్దతు ఎవరికి, అవకాశం ఎవరిని వరించనుందన్నది మరికొన్ని రోజుల్లో స్పష్టమవుతుంది. కానీ ఇప్పటి నుంచే నడికూడ మండల రాజకీయాలు రోజురోజుకూ మరింత వేడెక్కుతున్నాయంటే అతిశయోక్తి కాదు.




**- ఒక్కో పార్టీ నుంచి ఐదారుగురు**

మద్దతు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో పోటీ కనపడుతుంది. ఆయా పార్టీలో సర్పంచ్ పదవికి పోటీ చేయాలని ఆశిస్తున్న ఐదారుగురు మద్దతు కోసం పోటీ పడుతుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఇదే సమయంలో కొన్ని పార్టీల్లో ఆశావాహులు తమ ప్రత్యర్థులను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. 'ఈసారి నాకు ఒక్క ఛాన్స్... నెక్స్ట్ మీకే మా పూర్తి సపోర్ట్!' అంటూ భరోసా ఇస్తున్నట్లు తెలిసింది. అయితే పోటీదారులు నిజంగా వారు వెనక్కి తగ్గుతారా లేదా రెబల్ గా రంగంలోకి దిగుతారా అన్నది ఆసక్తి రేపుతుంది.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.

వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915